
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కన్నుల పండుగగా కోదండరామయ్య తెప్పోత్సవం



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోనేటిమిట్టన జరుగుతున్న శ్రీకోదండరామస్వామి వారి బ్రహో త్సవాలలో భాగంగా కోదండరామయ్య తెప్పొత్సవం కన్నుల పండుగగా జరిగింది.తెప్పను పలురకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు.స్వామి వారు కాళేయమర్దనం అలంకారంలో తెప్పోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరశించారు.కాళేయమర్దనం అలంకారంలో స్వామి వారు ప్రత్యేకంగా కృష్ణావతరంలో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామివారి తెప్ప మూడు చుట్లు కోనేటిలో తిరిగింది.తెప్ప తిరిగే సమయంలో పెద్దఎత్తున బాణాసంచిని కాల్చారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.బెజవాడ నరేష్‌చంద్రరెడ్డి మార్గదర్శకులుగా వ్యవహారించారు.

## హనుమంతువాహనంపై ఊరేగిన శ్రీచెన్నకేశవుడు




**వింజమూరు, ఏప్రిల్5ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారు హనుమంతు వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పాతూరు ప్రాంతవాసులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. వివిధ రకాల డప్పు వాయిద్యాలతో, వెలుగులు విరజిమ్మే బాణాసంచా మోతలతో స్వామివారు గ్రామోత్సవానికి బయలుదేరి భక్తులకు దర్శనమిచ్చారు .పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను అలరించారు. ఈకార్యక్రమంలో పాతూరు భక్తబృందం పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం



**చేజర్ల,ఏప్రిల్5ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా 2వరోజు అయిన బుధవారం రాత్రి సీతారాముల కళ్యాణమహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉభయకర్తలు పీర్ల పార్థసారధి , ఆయన సతీమణి వసంత ఆధ్వర్యంలో ఈ కళ్యాణం జరిగింది. బాణాసంచా మోతలు , మంగళవాయిధ్యాల నడుమ వారి ఇంటి వద్దనుంచి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను తీసుకొని తరలి వెళ్ళారు. అనంతరం ఆలయ పూజారి వాకాణి శ్రీనివాసశర్మ కళ్యాణతంతును నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎదురుకోలు పలువురిని ఆకట్టుకుంది. కళ్యాణకార్యక్రమంలోని ఘట్టాలను వివరిస్తూ ప్రతి ఘట్టం ప్రాముఖ్యతను వివరిస్తూ కళ్యాణం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున కళ్యాణోత్సవానికి హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సీతారామ, లక్ష్మణ , ఆంజనేయస్వామి ప్రత్యేక పూల అలంకరణలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం లో బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నృసింహుని పవిత్రోత్సవాల్లో హంసవాహనంపై శ్రీవారు




**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్05 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలలో బాగాంగా బుదవారం స్వామి వారికి హంస వాహనోత్సవం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 8 గంటలకు స్వామి వారికి విశేష పూజలు,హోమాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఉద్యానవన మండపంలో స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు,పెరుగు,నెయ్యి,తేనే,పంచదార,వివిద రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం('అభిషేకం),నిర్వహించారు సాయంత్రంయాగశాలలో నిత్యహోమం,విశేష పుజలు నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటలకు స్వామి వారికి హంసవాహనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చేజర్ల మండల,ఆదూరుపల్లి గ్రామానికి చెందిన పీర్ల పార్దసారధీ,వసంతకుమారి, రాపూరు మండలం తెగచర్ల గ్రామానికి చెందిన గోమసాని వేణు, రాధ, పోదలకూరు, మారుతీ నగర్‌కు చెందిన శ్రీరస్తు షాపింగ్ మాల్ వారు వ్యవహరించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, సిబ్బంది పి.లక్ష్మీనారాయణ,సారధీ ఇతర సిబ్బంది పర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, గుండ్లూరు శశీ స్వామి, త్రినాధ్ స్వామి తదితరలు నిర్వహించారు.

## కొనుగోలు వెబ్‌సైట్‌ను ప్రారంభించలేని మంత్రి



**నెల్లూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం** మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డి సొంత జిల్లాలోనే ధాన్యం కొనుగోలు వెబ్‌సైట్‌ను చేయించలేని మంత్రి వద్ద ధరలను అమాంతం పెంచేశానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొదటి పంటగా సాగు చేసిన ఆర్ఎన్ఆర్, బీపీటి రకాల ధాన్యానికి దేవుడి దయతో మంచి ధర లభించిందన్నారు. కర్ణాటక, తమిళనాడు నుంచి రాష్ట్రానికి వ్యాపారులు వచ్చి ప్రభుత్వ మద్ధతు ధర కన్నా ఎక్కువగా పుట్టి రూ.20వేలు వరకు కొనుగోలు చేయడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పంటలు ఎక్కువగా పండించే పలు దేశాల్లో సంభవించిన వరదలు, కరువులు, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో ధరలు పెరిగాయని అంతే కాని కాకాణి, జగన్లు చేసింది శూన్యమన్నారు. ధరలను ఆయనే పెంచినట్లు గోవర్ధన్‌రెడ్డి డబ్బాలు కొట్టుకుంటున్నాడన్నారు. వ్యవసాయశాఖామంత్రికి ధరలు పెంచేంత శక్తి ఉంటే నెల్లూరు జిలకర, 1010 రకాల ధాన్యాన్ని ఎందుకు కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేయించలేకపోయారని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా 18లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే 1.42 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. 224 కొనుగోలు కేంద్రాలు తెరుస్తామని అధికారులు ఆర్భాటాలకే పరిమితమైయ్యారన్నారు. రైతు భరోసా కేంద్రానికి రైతు వెళ్ళి తమ వద్ద ధాన్యం ఉన్నాయని చెపితే చాలంట, వాళ్ళే గోతాఈలు తెచ్చుకుని, హమాలీలను వాళ్లే తీసుకొచ్చి, రవాణా ఖర్చులు భరించి ధాన్యం తీసుకెళ్ళి వారంలో వారి వారి ఖాతాల్లో జమ చేస్తామని జగన్ చెప్పి మాటలు నీటి మూటలకే పరిమితమైనాయన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో రైతు వద్ద ఎన్ని టన్నుల ధాన్యం ఉన్నా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మరుసటి రోజే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో ఎకరాకి పెట్టుబడి రూ.20వేలులోపు అవుతుంటే నేడు అది రూ.35వేలు దాటిపోయిందన్నారు. నాలుగేళ్ళ తరువాత జగన్‌కి ఇప్పుడు భూసార పరీక్షలు గుర్తుకు రావడం విచిత్రంగా ఉందన్నారు. ఇన్ని రోజులు ఎందుకు పరీక్షలు జరపలేదని సోమిరెడ్డి నిలదీశారు. జలదంకిలో రైతులు బస్తాల్లోకి ధాన్యం ఎత్తి నెలరోజులుగా ఎదురుచూస్తున్నారని ఈ రోజుకీ వారికి దిక్కులేదన్నారు. కాలువల రిపేర్ల పేరుతో సర్వేపల్లి రిజర్వాయర్ కింద మూడు సీజన్లలో రెండు పంటలకు నీళ్ళు ఆపేశారని, ఏమి అనలేని పరిస్థితుల్లో రైతులు మౌనంగా ఆ బాధలను భరిస్తున్నారన్నారు. ఇరిగేషన్ పనులు పేరుతో కనుపూరు కాలువలో రూ.43కోట్లు ఎత్తేశారని మిగిలిన సాగునీటి కాలువ పనుల్లోనూ రూ.70కోట్ల వరకు కుంభకోణం జరిగిందని చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. ఆర్టీఐ ద్వారా మేము కోరిన సమాచారం బయటకి వస్తే కాకాణి అవినీతి దందా బయట పడుతుందని భయపడుతున్నారని, సొంత జిల్లాలో ఎరువులు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతుంటే అడ్డుకోలేని స్థితిలో వ్యవసాయశాఖామంత్రి ఉన్నాడని విమర్శించారు. ఈ సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## నేడు కొండబిట్రగుంటలో చైత్ర పౌర్ణమి గరుడ సేవ



**బిట్రగుంట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పౌర్ణమి శ్రీవారి గరుడ సే వలో భాగంగా గురువారం చైత్రశుద్ధ పౌర్ణమి గరుడ సేవను నిర్వహి సు_న్నట్లు ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈ గరుడ సేవకు ఆల య ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి దంపతులు ఉభ య కర్తలుగా వ్యవహరిస్తారని కావునభక్తులు శ్రీవారి గరుడ సేవలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# కన్నులపండుగగా కోదండరాముని రథోత్సవం



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** రామనామసంకీర్తనల నడుమ.....పోటెత్తిన జనవాహిన మధ్య శ్రీకోదండ రామస్వామి వారి రథోత్సవం కన్నులపండుగగా సాగింది.బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం కోదండ రామస్వామి వారి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. మొదట అర్చకులు రథం వద్ద



వాస్తుపూజ,రథంగహోమం,బలిదానం వంటి పూజాకార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం సీతాలక్ష్మణుడైన కోదండరామస్వామివారు రథాదరుడు కాగా ఆలయం వద్ద నుండి బయలుదేరింది. బుచ్చిరెడ్డిపాళెం పురవీధులలో కన్నుల పండుగగా రథోత్సవం సాగింది. కొబ్బరి యాలు కొట్టి,గుమ్మడికాయలు ఉంచి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.రథంపైన మిరియాలు చల్లారు. గ్రామ పురువీధులలో పెద్ద ఎత్తున భక్తులు చలివేంద్రాలు ఏర్పాటు చేసి పులిహోర, మజ్జిగ, పానకం, నీళ్ల ప్యాకిట్లు అందజేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి కార్య క్రమాలను పర్యవేక్షించారు. బెజవాడ నరేష్ చంద్రారెడ్డి రథంపైన ఉండి ప్రజలకు మార్గదర్శకం చేశారు. ఎస్ఐలు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. భక్తులు ఎండను సైతం లెక్క చేయకుండా రథాన్ని లాగారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్5,ప్రభాతవార్త** డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్,జిల్లా రెవెన్యూ అదికారి వెంకటనారాయణమ్మ,తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ దేశ స్వాత ంత్ర్య ఫలాలు అన్నీ వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో సమసమాజ స్థాపన కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయులు జగ్జీవన్‌రామ్ అన్నారు. ఏ శాఖలో పనిచేసినా ఆ శాఖకు వన్నె తెచ్చిన మహనీయులు జగ్జీవన్‌రామ్ అని,వారు కేంద్ర మంత్రివర్గంలో ఒక్క ఆర్థిక శాఖ మినహాయించి మిగిలిన ప్రధాన శాఖలన్నీ నిర్వహించగం జరిగిందన్నారు.కేంద్ర కార్మికశాఖామంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు,కార్మికుల ఉదో ్యగ భద్రతకు కృషిచేశారన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖమంత్రిగా పనిచేసిన సమయంలో ఆహార సంస్కరణల తీసుకువచ్చి హరిత విప్లవానికి నాంధి పలికారని,అలాగే రక్షణ శాఖామంత్రిగా పనిచేసిన సమయంలో బంగ్లాదేశ్ ఏర్పాటు కావడానికి కారకులు అయ్యారని ఆయన చెప్పారు.బాబు జగ్జీవన్‌రామ్ ఒక సామాన్యమైన పేదకుటుంబంలో పుట్టి దేశానికే ఉపప్రధానికగా పనిచేసిన వ్యక్తి అని అన్నారు.అదేవిధంగా కార్మిక,వ్యవసాయశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలవడం జరిగిందని,వారిని సూ ్ఫర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని అన్నారు. జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల సంరక్షణ నా బాధ్యత



**నెల్లూరు క్రైమ్,ఏప్రేల్5,ప్రభాతవార్త:** నగరంలోని ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి సిహెచ్ విజయరావు ట్రాపిక్ పోలీసులకు ఎండ తీవ్రతనుండి రక్షణ కల్పించేందుకు 150 వాటర్ కూలర్లు ,150టోపీలు మరియు 150చలువ కళ్ళద్దాలు అందించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు ఎండనక వాననక నిత్యం ట్రాపిక్ సిబ్బంది కష్టపడి విధులు నిర్వహిస్తున్నారనిఅందువల్ల వారి సంరక్షణ నాభాధ్యతని స్పష్టంచేశారు.ఎండ తీవ్రత అధికమవడంవల్ల మంచినీరు బాగా త్రాగాలని వడదెబ్బలాంటి ప్రమాదకర పరిస్తితులకు గురవ్వకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూసించారు.నగరంలో ట్రాపిక్‌ను సమన్వయ పరచడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్న సిబ్బందిని అభినందించారు.ముఖ్యంగ ప్రముఖుల రాకపోకల సమయంలోను,విద్యార్దుల పరీక్షల సమయంలోను ఇటీవల జరిగిన హనుమాన్‌శోబాయాత్రను విజయవంతం చేయడంలో ట్రాపిక్ సిబ్బంది సేవలు అమోఘమని ప్రశంచించారు. జిల్లా అడిషనల్ఎస్.పి హిమవతి,ట్రాపిక్ డి.ఎస్.పి సుబాన్‌బాషా,సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు,సబ్ ఇన్‌స్పెక్టర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతికి ఘన నివాళులు



**నెల్లూరు క్రైమ్,ఏప్రేల్5,ప్రభాతవార్త:**మాజీ ఉపరాష్ట్రపతి బాబూజగజ్జీవన్‌రామ్ జయంతి సందర్బంగ జిల్లా పోలీస్‌కార్యాలయంలో ఎస్.పి విజయరావు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు మానవతావాదం, ఆదర్శవాదం వంటి పలు సద్గుణాలు కలిగిన మహోన్నతవ్యక్తి బాబూజగజ్జీవన్‌రామని అందువల్ల ప్రజలందరు ఆప్యాయంగ బాబూజీ అని పిలుచుకునే వారని వివరించారు.అంటరానితనంపై ఉక్కుపాదం మోపి దేశప్రజలందరిని సంఘటితం చేసిన గొప్పవ్యక్తి బాబూజీ అని పేర్కొన్నారు.ఎంతోమందికి మార్గదర్శకుడైన బాబూజీ అజాతశత్రువుగ వుంటు స్వాతంత్ర్యసమరయోధుడిగ సంఘసంస్కర్తగ పేరు గాంచినారని అన్నారు.మొదటి మహిళా లోక్‌సభస్పీకర్ అయిన మీరాకుమారి తండ్రి ప్రజానాయకుడైన బాబూజగజ్జీవనరామ్‌మని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి హిమవతి,క్రైమ్ అడిషనల్ ఎస్.పి ప్రసాద్,ఇతర పోలీస్ ఉన్నతాదికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా నిధులు విడుదల



**తోటపల్లి గూడూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహిళల ఆర్థిక సంరక్షణ కొరకు వివిధ రకాల ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైయస్సార్ మూడోవిడత ఆసరా నిధులు విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 762సంఘ బంధాల ద్వారా 7628మంది లబ్ధిదారులకు 6కోట్లా 10లక్షల నిధులను విడుదల చేశారు.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసే క్రమంలో వైయస్సార్ ఆసరా పథకం కింద రాష్ట్రంలో 19వేలకోట్లు జిల్లాలో 860కోట్లు సర్వేపల్లి నియోజకవర్గంలో 92కోట్లు,తోటపల్లి గూడూరు మండలంలో 18కోట్ల27లక్షలు మహిళా సంరక్షణకు కేటాయించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున ్న పథకాలు మహిళల పేరుతోనే ఉండటం ప్రభుత్వ చిత్తశుద్ధికి కారణమన్నారు.బ్యాంకుల ద్వారా 75శాతం వడ్డీ వసతులు కల్పించామన్నారు.గతంలో తెలుగుదేశం పార్టీ విధానాన్ని ప్రస్తుతం వైకాపా పాలనకు గల తేడాలు ప్రజలు గమనించాలన్నా రు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత,మాజీ విజయ డైరీ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి,డిఆర్డీఏ పిడి సాంబశివారెడ్డి,సీసీ శ్రీనివాస్,ఏపీఎం శైలజ,మండల వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్,వైకాపా నేతలు మన్యం సుబ్రహ్మణ్యంగౌడ్,చిరంజీవి గౌడ్,ఇసనాక రమేష్‌రెడ్డి,టంగుటూరు పద్మనాభరెడ్డి,గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి,తలమంచి సురేంద్రబాబు,ఆకుల మధుసూధన్,కిషోర్,పాకం ప్రవీణ్, పాల్గొన్నారు.

## మతోన్మాదం ముసుగులో బిజేపీ రాక్షస పాలన

### -పేదలను ముంచి కార్పోరేట్ శక్తులకు ప్రజాధనం పంపిణీ
### -కేంద్రప్రభుత్వ వ్యతిరేఖ ప్రచార క్యాంపెన్ విజయవంతం చేయండి
### -సమావేశంలో సిపిఎం,సిపిఐ నాయకుల వెల్లడి



**నెల్లూరు,ఏఫ్రిల్32 ప్రభావార్త-విద్య** మతోన్మాదం ముసుగులో కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం రాక్షస పాలనను సాగిస్తుందని, పేదలను వంచించి కార్పోరేట్ శక్తులకు తోత్తులుగా ఈ ప్రదాని మేదీ వ్యవహిస్తున్నారని సిఎం,సిపిఐ నాయకులు పేరొ ్కన్నారు. బుధవారం నగరంలోని స్థానిక సిపిఎం పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో ఇరుపార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతు కేంద్రంలోని బిజేపి అధికారంలోని వచ్చిన నాటినుండి రాజ్యాంగమౌళిక సూ త్రాలు, ప్రజాస్వామిక విలువలు, స్వేచ్ఛ హరించుకుపోతున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీలను సిబిఐ, ఈడీను వినియోగించి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. పేదలకు ఒక్క రూపాయి కూడా రాయితీ ఇవ్వని కేంద్రం బడా బాబులకు, కార్పోరేట్ శక్తులు లక్షల కోట్ల రాయితీలను ఇవ ్వటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను, వనరులను కార్పోరేట్స్‌కు దోచిపెడుతున్నారన్నారు. పె ట్రో, గ్యాస్, డీజిల్, నిత్యావసరాల ధరలు నానాటికి పెరుగుతున్నా ప్రభుత్వం పటి ంచుకోవటం లేదని, దీనితో పేదల జీవితం దుర్భరంగా మారిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతు రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ విధానాలు బిజేపీ విధానాలకు వంత పాడే విధంగా ఉన్నాయన్నారు. ప్రత్యేకహోదా, పోలవరం నిధులు, విభజన హామీలు, తదితర వాటిలో బిజేపీని జగన్ ప్రభుత్వం అడగలేని దుస్తితి నెలకొందన్నారు. వ్యక్తిగత లాబాల కోసం, కేసులకు భయపడి ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్దిని కేంద్రానికి తాకట్టు పెట్టడం విచారకరమన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు నిర్వహించనున్న ప్రచార క్యాంపెన్‌ను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం, మెహనరావు, చంద్ర రాజగోపాల్, కె.అజయ్‌కుమార్, సిపిఐ నాయకులు వి.రామరాజు, సిరాజ్, రమణయ్య, కత్తి శ్రీనివాసులు, మస్తాన్‌బీ, నాగేశ్వరరావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సమాజహితం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి జగజ్జీవన్ రామ్

**నెల్లూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం** బాబు జగజ్జీవన్‌రామ్ సామాన్య కుటుంబంలో జన్మించిన వారని, స్వలాభం కోసం కాకుండా సమాజహితం కోసం పోరాడిన మహానుభావుడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ కొనియాడారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి, వేదాయపాళెం సెంటర్‌లోని ఆయన విగ్రహానికి అబ్దుల్‌అజీజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ నేటి ప్రపంచం స్వార్ధంతో ముడిపడి ఉందన్నారు. సమాజం కోసం పోరాడిన ప్రతి ఒక్కరు అమరజీవులేనన్నారు. ఎన్ని వేల ఏళ్ళు గడిచినా వారి గురించి ప్రస్థావించుకుంటూనే ఉంటారన్నారు. జగజ్జీవన్‌రామ్ జీవితం ఆయన పోరాటాలు స్ఫూర్తిదాయకమని, చిన్న వయస్సు నుండే కుల వివక్షతపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. అది డబ్బుతో వచ్చిన వివక్షత కాదని, భారతదేశ డిఎన్ఎలో కుల వివక్షత వచ్చేసిందన్నారు. పాఠశాలల్లో తాగునీరు కుండలు వేరువేరుగా పెట్టేవారని, జగ్జీవన్‌రామ్ వాటిని అనేకమార్లు పగలగొట్టారని ఆనాటి నుండే సమాజంలో మార్పు తేవాలి, అందరికీ సమాన హక్కులు ఉండాలన్న లక్ష్యం పెట్టుకున్న మహానుభావుడు జగజ్జీవన్‌రామ్ అన్నారు. 30 ఏళ్ళు సుధీర్ఘంగా మంత్రిగా పనిచేసిన ఘన చరిత్ర ఆయనదన్నారు. ఆయన జీవితం సామాన్యుడికే కాక, రాజకీయ నాయకులకు సైతం ఆదర్శమన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడచి దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, దొడ్డపనేని.రాజానాయుడు, నన్నేసాహెబ్, సాబిర్‌ఖాన్, మాతంగి.కృష్ణ, కాకి.ప్రసాద్, దారా.విజయబాబు, ఉయ్యాల.జగన్, ఇజ్రాయేల్, మారుతి, మిర్చి.రవి, రమేష్, సుబ్రమణ్యం, మహేష్, బాలకృష్ణ, వెంకటశేషు, అరవ.కిషోర్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్



**ఉదయగిరి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ప్రముఖస్వాతంత్ర సమరయోదుడు బహుముఖ ప్రజ్ఞాశాలి భారతదేశ మొట్టమొదటి దళిత మాజీ ఉపప్రధానిడాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఉదయగిరిలోని ఎంపిడిఒ కారా ్యలయంలోఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.దళితుడగా జన్మించిఆనాడు సమాజంలో ఉన్న అంటరాని తనం అనే జాడ్యాన్ని ఎదుర్కొని దీక్షతో ఉన్నత విద్యను అభ్యసించారు.స్వాతం త్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని జాతీయ నాయకులందరి ప్రశంసలు పొంది ఉన్నత పదువులు అలంకరించారు.స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటునే సాంఘిక సంస్కరణలు అమలకు కృషి చేసిన గొప్ప మేధవి అని కొనియాడారు. కుల వివక్షత లేని సమాజాన్ని ఆకాంక్షించి లక్ష్యసాదనకు కృషి చేసిన మహానీయుని సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

## దళిత దీనజనుల కోసం శ్రమించిన మహానీయుడు బాబు జగజ్జీవన్‌రామ్

**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఆనాటి సమాజంలో చదువు దూరమై,దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత,దళిత ధీన జనులకోసం శ్రమించిన మహానీయుడు బాబు జగజ్జీవన్‌రామ్ అని దళితనాయకులు భీమతాటి వెంకటరమణయ్య తెలిపారు.బాబు జగజ్జీవన్‌రామ్ 116 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్య క్రమంలో ఆయన మాట్లాడుతు స్వాతంత్ర సమరయోదులు,సమతావాది ,బహుముఖ ప్రజ్ఞాశాలి ,భారత తొలి ఉపప్రధాని దేశంలో సామాజిక న్యాయ సాదనకు గొప్ప కృషి చేసిన మహానీయుడు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ అని ఆయన తెలిపారు.నేటి తరం అలాంటి మహానీయుల్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .చిన్నారులకు స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో విల్సన్ యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బీద మస్తాన్‌రావును కలిసిన అన్నగారిపాళెం నేతలు



**కావలి రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**కావలిలో రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ శాసనసభ్యులు బీద మస్తాన్‌రావుని కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ నేతలు కలిశారు. కావలి ఎయంసి డైరెక్టర్ ఓగిరాల సుధాకర్, పులగం రామారావు, కోటయ్యలు బియంఆర్‌ని కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కావలి మండలంలోని పరిస్థితులు గురించి బీద మస్తాన్‌రావు అడిగి తెలుసుకున్నారు. బీద మస్తాన్‌రావుతో పాటు కావలి ఎయంసి మాజీ చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, కావలి మున్సిపల్ మాజీ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, జవహర్ భారతి కళాశాల సెల్ఫ్ ఫెనాన్స్ డైరెక్టర్, హెడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి తదితరులు వున్నారు.

## బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకు విజయలక్ష్మి తెలిపారు. కావలి నమస్కార్ సమావేశ మందిరంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన బుధవారం బిజెపి కావలి నియోజకవర్గ స్థాయి బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 7వ తేది నుంచి 17వ తేది వరకు ప్రతి పోలింగ్ బూత్‌కు 11 మందితో కమిటీ వేయాలని ఆమె తెలిపారు. ఇది బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగమన్నారు. ప్రతి బూత్‌కు ఒక వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి శక్తి కేంద్రం ప్రముఖ్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పాటుపడాలన్నారు. పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటీవల మాట్లాడిన ప్రసంగాన్ని ఆమె చదివి వినిపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో ప్రచారం చేసేందుకు బూత్ స్థాయి కమిటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో బిజెపి పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులకు, కార్యకర్తలకు వుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, అల్లూరు మండల అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుట్టుబోయిన మాధవరావు, మండల ప్రధాన కార్యదర్శులు, పదాధికారులు, వివిధ మోర్చ పదాదికారులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్ ఆశయాల బాటలో బిజెపి




**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ ఆశయాల బాటలో బిజెపి పయనిస్తోందని బిజెపి నేతలు తెలిపారు. బుధవారం కావలి ట్రంకురోడ్డులో వున్న జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి బిజెపి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పరుసు వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం మనోజ్‌కుమార్, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శివప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు కామినేని ఉదయలక్ష్మి, తూమాటి తిరుపతిస్వామి, మర్రిబోయిన అనిత, ముంగమూరు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. జగజ్జీవన్‌రామ్ భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. పార్లమెంటు సభ్యుడుగా 1936 నుండి 86 వరకు నిరంతరాయంగా కొనసాగి ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. 30 ఏళ్ల పాటు కేబినెట్ మంత్రిగా పనిచేసి మరో రికార్డును సొంతం చేసుకున్నారన్నారు. సామాజిక సమానత్వం, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడారన్నారు. ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు. బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బిజెపి మోడీ పాలనపై సత్యాగ్రహ ఉద్యమం




**తోటపల్లి గూడూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త:** బిజెపి మోడీ ప్రభుత్వ పాలనపై జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్యాగ్రహతరహాలో ఉద్యమం చేపడతామనిసర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి పూల చంద్రశేఖర్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బాబా సాహెబ్‌అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ నేత యువ నాయకుడు ఉన్నత రాజకీయ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీని వేదింపులకు గురిచేయడాన్ని విమర్శించారు.పారిశ్రామికవేత్త ఆదానిపై విమర్శలు చేసినందుకే కక్షసాధింపు ప్రారంభమైందన్నారు.ఆదానిపై మోడీకిగల ప్రేమను ఈసందర్భంగా గుర్తుచేశారు.వేలాది కోట్లు ఆదాని ఖాతాలుగ్రూపులో కి వెళ్లడం జరిగిందన్నారు.ఇందకోసం మోడీకి కోట్లాది ముడుపులు ముట్టినట్లు ఆరోపించారు.రానున్న కాలంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి నిరంకుశ వైఖరిపై సత్యాగ్రహ బాటలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దుంపలనాగయ్య,దాసరి అంకయ్య,తూపిలి రాంప్రసాద్,కె.గిరి,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన ‘గూడా’

**వింజమూరు,ఏప్రిల్5ప్రభాతవార్త:** వింజమూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రంగనాథ్‌గౌడ్‌ను వింజ మూరు మండల తెలుగుదేశంపార్టీ మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి కలిశారు. ఈసందర్భంగా నరసారెడ్డి ప్రస్తుతం వింజ మూరులో జరుగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో పోలీసు శాఖ తీసుకుంటున్న బందోబస్తు చర్యలు అభినందనీయమన్నారు. అనంతరం ఎస్ఐను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.



## రైతులధర్నాపై మాజీ సర్పంచ్ ఖండన

**మనుబోలు,ఏప్రేల్5,ప్రభాతవార్త** ః మండలంలోని వీరంపల్లి గ్రామానికి చెందిన తన సోదరుడు జెట్టి రామచంద్రారెడ్డి మంగళవారం తమసిల్‌దార్ కార్యాలయంవద్ద తెలుగుదేశంపార్టీ నాయకులతో కలసి ధర్నాచేసి తనపైన చేసిన ఆరోపణలను వీరంపల్లిగ్రామ మాజీ సర్పంచ్ వై.సి.పినేత వ్యవసాయ మండలి అధ్యక్షుడు జట్టి సురేంద్రరెడ్డి ఖండించారు.బుధవారం ఉదయం తహసిల్‌దార్ కార్యాలయంవద్ద వై.సి.పి మండల కన్వీనర్ హరగోపాల్‌రెడ్డి,ఉపసర్పంచ్ కడివేటిచంద్రశేఖరరెడ్డి సమక్షంలో తన అనుచరుల ఆద్వర్యంలో వివేఖర్లతో మాట్లాడారు.13.10.2008వ సంవత్సరంలో సర్వేనంబర్ 82బార్2లో జెట్టి రామచంద్రారెడ్డి తనకు అప్పులున్నాయని పొలం అమ్మాడని చెప్పారు.30లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని 3.86సెంట్లు తనకు రామచంద్రారెడ్డి అమ్మిన భూవివరాలను తెలియజేస్తూ అప్పట్లో తనకు రాసియిచ్చిన అగ్రిమెంటును మీడియా సమావేశంలో చూపించారు.డబ్బులు తీసుకోలేదని మనుబోలమ్మ గ్రామదేవతవద్ద ప్రమాణంచేస్తాడా అని సురేందర్‌రెడ్డి అన్నారు.అవసరానికి డబ్బులు తీసుకొని ఇపుడు మాటమార్చి ఇలా రాజకీయం చేయడం తగదని హితవు పలికారు.నాడబ్బులు నాకిస్తే పొలం ఆయన ఇచ్చేస్తానని ప్రకటించారు.ఆయన వెంట ఆగ్రామ వై.సి.పి నేతలు జట్టి సుధీర్‌రెడ్డి,మన్నెమాల మురళీధర్‌రెడ్డి,పలగాని శేసిరెడ్డిఎద్దల వెంకట సుబ్బయ్య,చెవిటిపల్లి వెంకటేశ్వర్లు,పొట్టేళ్ళ శ్రీనివాసులు,వి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రాములోరి కళ్యాణం



**వరికుంటపాడు,ఏప్రేల్5,ప్రభాతవార్త:**గత తొమ్మిది రోజులుగ జరుగుతున్న సీతారామ బ్రహ్మోత్సవాలలో భాగంగ బుధవారం వైభవోపేతంగ సీతారాముల కళ్యాణోత్సవం వేదమంత్రోశ్చరణలమద్య అంగరంగ వైభవంగ జరిగింది.స్తానిక వరికుంటపాడు రామాలయ ఆవరణంలో ఉదయంనుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయకపూజ,పుణ్యాహవచనం,పూలదండల మార్పిడి, జిలకరాబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు వంటి కార్యక్రమాలతో పండితులు శీతారాముల కాళ్యాణాన్ని నిర్వహించారు.వరికుంటపాడు మాజీ మండల అద్యక్షుడు సుంకర వెంకటాద్రి సుజన దంపతులు,టి.డి.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుంకర అంజనాద్రివిజయలక్ష్మి దంపతులు పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.అలాగే మద్యాహ్నం బోయిడి ప్రసాద్,బోయిడి వెంకటేశ్వరరావుల అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు వేలాదిగ తరలివచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## అందరికి ఆదర్శం జగజ్జీవన్‌రామ్

**వరికుంటపాడు,ఏప్రేల్5,ప్రభాతవార్త:** సామాజిక సమానత్వంపై పోరాటం సాగించిన స్వతంత్ర్యసమరయోధుడు బాబూ జగజ్జీవన్‌రామ్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని స్తానిక ఉన్నతపాఠశాల ప్రధానోపాద్యాయుడు శ్రీనివాసులరెడ్డి,టి.డి.పి ఎస్.సి సెల్ అధ్యక్షుడు తాతపూడి లాబాన్, మాజీ ఎం.పి.టి.సి నందిపాటి ఆరోన్‌లు అన్నారు.బుధవారం జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్బంగ పూలమాలలువేసి ఘననివాళు లర్పించారు.అలాగే తూర్పుచెన్నంపల్లిలో ఆదర్శసేవాసంస్త అధ్యక్షులు బక్తా ఆదెయ్య ఆద్వర్యంలో బాబూజగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాత బాబు జగజ్జీవన్‌రామ్



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రధాత డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ అని తెలుగుదేశం పార్టీ నేతలు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు బుధవారం కావలి ట్రంకురోడ్డులోని జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద 116వ జయంతి వేడుకల్ని టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడారు. 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. మన దేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో జగజ్జీన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, వికలాంగుల రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దార్ల శివకుమార్, రూరల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసు, మహిళా నేతలు గొట్టిపాటి మనోరమ, అశ్విని, శ్రీదేవి, నాయకులు పోతుగంటి శ్రీకాంత్, నేలపాటి మాల్యాద్రి, శాంతికుమార్, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లనాయుడు, ఆదిశేషయ్య, కొండా వెంకట్రావు, షేక్ రఫి, బూసి రవియాదవ్, వర్ధినేని వెంకటేశ్వర్లనాయుడు, అంబటి కిషోర్, హరీష్, అజయ్, పులివర్తి రవీంద్ర, బోసు రవి, నన్ను సాహెబ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు జగజ్జీవన్‌రాం కృషి ఎనలేనిది



**వింజమూరు, ఏప్రిల్5ప్రభాతవార్త:** దేశంలో ఉన్న కులవివక్షతకు, అంటరానితనంకు వ్యతిరేకంగా ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం అనేక పోరాటాలు చేసి సమసమాజ స్థాపన కొరకు పాటుపడ్డారని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మాశిలామణి, ఎస్ఐ రంగనాథ్‌గౌడ్‌లు పేర్కొన్నారు. బుధవారం వింజమూరు బంగ్లాసెంటర్‌లో మహాజన సోషలిస్ట్‌పార్టీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి , బాబు జగజ్జీవన్‌రాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్‌రాం గొప్ప నాయకుడని, అలాంటి వ్యక్తి జయంతిని జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. మనకోసం మన మహనీయులు కృషి చేశారో గురు ంచుకొని ముందుకు సాగాలని , వారి ఆశయసాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. భారతదేశానికి ఎనలేని సేవ చేసిన వ్యక్తి బాబు జగజ్జీవన్‌రాం అన్నారు. అప్పట్లో పాకిస్తాన్ యుద్ధం ప్రకటించిన రోజుల్లో పాకిస్తాన్‌పై దండెత్తి మనదేశ సైనికులను గెలిపించి భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడిన వ్యక్తి అన్నారు. మన దేశంలో పండిన పంటలు ఇతర దేశాలకు ఎగుమతై భారతదేశం ఆహార కొరత ఏర్పడి కరువుతో అల్లాడుతున్న సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా గిడ్డంగి వ్యవస్థను తెచ్చి ఆహార కొరతను నిలువరించేందుకు అనేక ఆహారధాన్యాలను నిల్వ ఉంచిన ఘనుడన్నారు. దళిత పీడిత వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహావీరుడన్నారు .ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు వడ్లపల్లి కృష్ణయ్య, ఎడిపిఎస్ నాయకులు గుజ్జు చెన్నయ్య, మహిళా విభాగం జిల్లా కోకన్వీనర్ మందా సుజాత, ఎంఎస్‌పి మండల నాయకులు నీలం శ్రీనివాసులు, దళిత ప్రజా సంఘ నాయకులు ఎం.పెద్దన్న, వాసు, కృష్ణయ్య, జి.సాంబశివరావ్, పల్లెబోయిన మాల్యాద్రి , గంగవరపు సుబ్బరాయుడు, గొల్లపల్లి చిన్నపెంచలయ్య, జి.రమణయ్య, పి.చంద్రశేఖర్, జి.వెంగళరావ్, ఎ.వెంకటేష్, ఎంఎస్‌పి నాయకులు వి.ప్రసాద్, భార్గవ్, ధనరాజ్, విద్యార్థులు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో జగజ్జీవన్‌రాం జయంతి

**వింజమూరు,ఏప్రిల్5ప్రభాతవార్త:** వింజమూరు పంచా యతీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి తాజా, మాజీ జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, పులిచర్ల వెంకటనారాయణరెడ్డిలు హాజరై జగజ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్‌రాం ఓ పేద కుటుంబంలో జన్మించి ఆయన తండ్రి స్ఫూర్తితో అహింసా తత్వాన్ని పుణికిపుచ్చుకొని మహాత్మాగాంధీతో కలసి స్వతంత్ర ఉద్యమాల్లో పాల్గొన్న నాయకుడన్నారు. కుల వివక్షతకు, అంటరానితనంకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. కేంద్రంలో అప్పట్లో ఎక్కువకాలం వివిధ శాఖల్లో మంత్రిగా పనిచేసిన ఆదర్శప్రాయుడు జగజ్జీవన్‌రాం అన్నారు. దళితులకు అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు కల్పిస్తే జగజ్జీవన్‌రాం వాటిని చట్టరూపంలో అమలు చేసేందుకు కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను అందరూ పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొండాపురం టిడిపి కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**కొండాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొండాపురం టిడిపి కార్యాలయంలో బుధవారం బాబు జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి బొల్లినేని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడారు. పేదల కోసం జగజ్జీవన్‌రామ్ పోరాటాలు చేశారన్నారు. ఆయన గాంధీతో కలిసి స్వాతంత్ర ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, టిడిపి జిల్లా పార్లమెంటు అధికార ప్రతినిధి కృష్ణయ్య, మండల క్లస్టర్ చెరుకూరి వెంకటాద్రినాయుడు, టిడిపి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పోలినేని రమేష్, టిడిపి సర్పంచ్ మాచర్ల, చాగంటి కృష్ణ, దళిత సంఘాల నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగజ్జీవన్‌రామ్ ఆశయాలను తుంగలో తొక్కుతున్న వైసిపి ప్రభుత్వం




**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ ఆశయాలను వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని దళిత నేతలు దుయ్యబట్టారు. కావలి పట్టణ ఆర్టీసి బస్టాండ్ సెంటర్‌లో జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద బుధవారం ఎంఎస్‌పి,ఎంఇఎఫ్‌ల ఆధ్వర్యంలో 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఇఎఫ్ రాష్ట్ర నాయకులు పరుసు రమేష్, మందా వెంకటేశ్వర్లు, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, ఎమ్మార్పీఎస్ జిల్లా నేతలు జి.వెంకటేశ్వర్లు, చేవూరి కిరణ్‌కుమార్, మర్లపాటి రాధయ్య, కొండయ్య, జయప్రకాష్, జయంత్ మాదిగ, రాఘవులు, పల్లవోలు సుకుమార్, వేముల సీతారామయ్య, మహిళా నేతలు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం దళితలను చంపి డోర్ డెలివరి చేస్తుంటే హత్య చేసిన వారిని సన్మానించడం దారుణమన్నారు. కడపలో ఇటీవల జిల్లా అధికారి అచ్చెన్నను చంపి శవాన్ని చూపించడం జగజ్జీవన్‌రామ్ ఆశయాలు దెబ్బతీయడమేనన్నారు. జగజ్జీవన్‌రామ్ దళిత పులి అని కొనియాడారు. దళితుల కోసం ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయన్నారు. భారతదేశ మాజీ ఉపప్రధానిగా ఆయన సేవలు నిరుపమానమన్నారు.

## సోషల్‌మీడియా పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు

**వింజమూరు, ఏప్రిల్5ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో వేంచేసియున్న శ్రీసీతారాముల వారి బ్రహ్మోత్సవాలు పూర్తయిన వెంటనే నిర్వాహకులపై సోషల్ మీడియాల్లో వచ్చిన పోస్టులపై గ్రామస్తులతో ఎన్నుకోబడిన చీమల వెంకటరత్నారెడ్డి బుధవారం ఫిర్యాదు చేశారు. వింజమూరులో నివాసముంటున్న ఉపాధ్యాయుడు అంకినపల్లి మధుసూధన్‌రెడ్డి గ్రామంలో జరిగిన ఉత్సవాలకు సంబంధించి అవమానకరంగా ఉండేలా పోస్టులను సోషల్ మీడియాలో పెట్టారని ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ఇలాంటి పోస్టులను సోషల్‌మీడియాలో పెట్టడంతో గ్రామంలో గొడవలకు, వివాదాలకు ఆజ్యం పోసేలా ఉందన్నారు. మధుసూధన్‌రెడ్డిని వెనుకనుండి వెంకటరెడ్డి అనే అతను ప్రోత్సహం ంతో మధుసూధన్‌రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాడని వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## తహశీల్దార్ కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ జయంతి



**బిట్రగుంట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంట దేవస్థాన ప్రధాన అర్చకులు నియామకం



**బిట్రగుంట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బోగోలు మం డలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వా మి దేవస్థాన ప్రధాన అర్చకులుగా ఈపూరు సత్య నారాయణాచార్యులను నియమిస్తూ దేవదాయ ధ ర్మాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ ఆయనను అభినందించి నియా మక పత్రాన్ని అందజేశారు.

## అల్లూరులో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి



**అల్లూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** అల్లూరులో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం జ్యోతిరావుపూలే స్వచ్ఛ భారత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పి.కృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో, ఎంపిడివో కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## నవరత్నాలను ప్రజలందరికీ అందించడమే జగనన్న లక్ష్యం



**మర్రిపాడు, ఏప్రిల్5ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేదలకు నవరత్నాలను అందించడమే లక్ష్యంగా 'మానమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని బుధవారం మర్రిపాడు వైసిపి నాయకులు , జెసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులు నాయుడు ప్రారంభించారు. ఈసందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మానమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా పేద విద్యార్థుల విద్యాభ్యున్నతికొరకు అమ్మఒడి, వసతిదీవెన, విద్యాదీవెన ద్వారా విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అభ్యసించేలా చేశారన్నారు. ఎంపిపి లక్ష్మీశ్రీనివాసులునాయుడు మాట ఆలడుతూ ముఖ్యమంత్రి ఆశయాలను అమలుపరిచే విధంగా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజల యోగక్షేమాలను పర్యవేక్షిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని వారి ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళ్ళి క్షేత్రస్థాయిలో వారి మనోభావాలను తెలుసుకునేందుకే ఈకార్యక్రమాన్ని చేపట్టామన్నారు .ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, వైసిపి నాయకులు ముట్టుకుందు లక్ష్మీరెడ్డి, ముట్టుకుందు సిద్దారెడ్డి, చెన్ను శ్రీధర్‌రెడ్డి, దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి, సోమల మాధవరెడ్డి, శ్రీనివాస్, కొండారెడ్డి, బొర్రా వెంకటేశ్వర్లురెడ్డి, చంద్రా నారాయణస్వామి, జిఆల్ల సోషల్‌మీడియా కోకన్వీనర్ పొంగూరు సుధాకర్, ఎస్.కె.మౌలాలి, ఎంపిటిసి సభ్యులు , సరపంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు , వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆలయ అభివృద్ధికి లక్ష వితరణ



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో పూర్తిస్థాయిలో రంగులు వేసేందుకు గానూ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా లక్ష రూపాయలు నగదును బుధవారం జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్‌కు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి,సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు పి. మోహన్, తదితరులు ఉన్నారు.

## జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** : బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుదవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ దృక్పదం కలిగిన దళిత ఉదారకుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. అంటరాని తనం , కుల వివక్షతకు వనయతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు ఆయనే అన్నారు. దళితులకు అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు కల్పిస్తే బాబు జగ్జీవన్ రామ్ వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి కృషి చేశారన్నారు. రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారతదేశం విజయం సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన జయంతి సందర్భంగా అటువంటి మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రమణయ్య, వినయ్, సురేష్, మహ్మద్, దుర్గేష్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** : పొదుపు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ఆశయమని ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెవేరుస్తూ ముందుకు సాగుతున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. స్థానిక పడుగుపాడు పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మూడవ విడత ఆసరా కింద కోవూరు మండలానికి మంజూరైన 10.38 కోట్ల చెక్కును వారికి అందించడమే కాకుండా బ్యాంకుల ద్వారా మంజూరైన ఆసరా నిధులను కూడా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అపనపటి ముఖ్యమత్రి చంద్రబాబు పసుపు కుంకుమ పథకం కింద మహిళలను మోసం చేస్తే ప్రస్తుత వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఆశించిన మేర లేకపోయినా మడమ తిప్పకుండా చెప్పిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేశారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో వచ్చేందుకు అన్ని వర్గాలతో పాటు మహిళల పాత్ర కూడా కీలకమన్నారు. ఈ మూడు నాలుగు సంవత్సరాల పాలనలో పార్టీలకు అతీతంగా రాజకీయాలు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నేరుగా వారి వారి ఖాతాలో నిధులు జమ చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీదే అన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఆసరా కింద పొదుపు మహిళలకు మూడు విడతల్లో 110 కోట్ల మేర నిధులు ముఖ్యమంత్రి జమ చేశారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక ధననయవాదాలు తెలియ జేసున్నామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి ఎమ్మెల్యేతో పాటు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పొదుపు మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి,జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు సీహెచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అమ్మద్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లలిత, ఏపీఎం వెంకటస్వామి, సీసీలు రాజశేఖర్, శౌరీ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వీవోఏలు, పొదుపు మహిళలు ఉన్నారు.

## మైనారిటి గురుకులంలకు ధరఖాస్తుకు గడువు ఈనెల24 వరకు



**నెల్లూరు టౌన్,ఏప్రేల్5,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మైనారిటీ గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శి ఆర్ నం సింహారావు ఉత్తర్వుల మేరకు కొత్తగ ప్రవేశాలు కోరు మరియు ఖాళీగావున్న సీట్ల భర్తీ ప్రవేశాలకు విద్యార్థులు తమ ధరఖాస్తులను ఈనెల 24వతేది కాగ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ద్వారా చేసుకోవాలని నెల్లూరు ఆటోనగర్ గురుకుల బాలుర మైనారిటి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి కామేశ్వరి తెలిపారు. బుధవారం సాయంత్రం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌గురుకుల పాఠశాల ఉమ్మడి వెంకటగిరి( బాలికలు) చిలమాన్‌చేను (బాలురు),వెంకటగిరి జూనియర్ కళా శాల(బాలురు),గండిపాళెం(బాయిస్),తుమ్మలపెంట (బాలికలు), ఆత్మకూరు(బాలికలు),నెలూ ్లరు(మైనారిటి బాయిస్)లకు 2023,24 విద్యాసంవత్సరానిక 5వతరగతి,ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోవాలని అలాగే 6,7,8 తరగతులలో మిగిలివున్న ఖాళీసీట్లకు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.అన్ని తరగతుల వారికి మే20తేది ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు.పూర్తి వివరాలకోసం 9701889873 అనే చరవాణి నంబర్‌కు సంప్రదించి తెలుసుకోవచ్చని ఆమె తెలిపారు.

## టిడిపి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**కందుకూరు,ఏప్రిల్5,ప్రభాతవార్త** భారత తొలి ఉపప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడు కలు టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు నెలూ ్లరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు. ముందుగాస్వర్గీయ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక కట్ చేశారు. టౌన్ చర్చి దగ్గర ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్ర మంలో చదలవాడ కొండయ్య,రాయపాటి శ్రీనివాసరా వు, రెబ్బవరపుమాల్యాద్రి,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు,దారా శ్రీనివాసులు,కంసాని మయూరి, మా ల్యాద్రి,సుకుమార్,చిలకపాటి మధు,షేక్. రఫీ,బెజవాడ ప్రసాద్,కూనం నరేంద్ర,బత్తిన ఆదెమ్మ,రూబీ,చుండూరి శ్రీనివాసులు,పొడపాటి మహేష్,రావి సరిత,రసూ ల్‌బీ,ప్రసన్న,అశ్వినీరాణి,శ్రీదేవి,వెంకట రత్తమ్మ,వేణు,ఐటిడిపి అధ్యక్షులు షేక్.మున్నా పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రాం ఆశయాలు అందరికి ఆచరణీయం



**వింజమూరు, ఏప్రిల్5ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక యోధుడు బాబు జగజ్జీవన్‌రాం అని ఎమ్మార్పీఎస్ నాయకులు బూదాల ప్రేమదాస్‌మాదిగ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలికల వసతిగృహంలో జగజ్జీవన్‌రాం 116వ జయంతి సందర్భంగా విద్యార్థులతో కలసి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారి, రమణయ్య , విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుడు జగ్జీవన్‌రామ్



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** : భారత దేశంలో 52 ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన ఏకైక వ్యక్తి జడ్జీవన్‌రామ్ అని, అటువంటి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకు వెళ్లాలని మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలంలో సోమవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల హక్కులను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్‌రామ్ ఎనలేని కృసి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్‌బాబు, మహేష్, బాలరవి, సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, శివప్రసాద్ ఆచారి, హేమంత్, శీనయ్య, వరప్రసాద్, తదితరులు ఉన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగజ్జీనవ్ రామ్



**నెల్లూరు,ఏప్రిల్5 ప్రభాతవార్త–విద్య** అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా,వారి అభ్యునతి కోసం డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ కుషిచేశారని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. దేశ మాజీ ప్రధాని జగజ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జనసేనపార్టీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక వేదాయపాలెం సెంటర్‌లోని ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు దేశ ప్రధానిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, పేదలకు దీన బాందవునిగా, ఆయన చేసిన సేవలు భావి తరాలకు స్ఫూర్తి_దాయకమన్నారు. యువత వారి ఆశయసాధనకు పాటుపడాల న్నారు. మహాత్ముల స్ఫూర్తితో అన్నీ వర్గాల వారికి రాజ్యాధికారం అందిచాలనే సదుద్దేశ్యంతో పేలకోసం కష్టపడుతున్న తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోలా విజయలక్ష్మీ, వాని, వెంకట్, ఖలీల్, బాలాజీ, శ్రీను, నారాయణ, హుమయూన్, ప్రశాంత్‌గౌడ్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్‌రామ్ కు జనసేన ఘననివాళి



**నెల్లూరు,ఏప్రిల్5 ప్రభాతవార్త–విద్య** భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకి జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు నగరంలోని స్దానిక వేదాయపాలెం సెంటర్‌లోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. పేదలకోసం, బడుగుబలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. దేశ అత్యున్నత పదవుల్లో ఉంటూ అంకిత భావంతో పనిచేసిన ఆయన యువతకు మార్గదర్శకులన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, కరీం, భీమా, శ్రీను, విజయ్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సీతారామపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త** స్వాతంత్ర సమరయోధుడు బహుముఖ ప్రజ్ఞాశాలి రాజనీతి దురందురుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ 116 వ జయంతి వేడుకలు సీతారామపురం మండలంలోనిఎంపిడిఒ కార్యాలయంలో మహనీయుల విగ్రహ నిర్మాణ కమీటి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కలెవెల ఎలిషాకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ సీనియర్ ఉపాధ్యాయులు ఎ.వి రమణయ్య, మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహం, నేలటూరు జాషువా,మండలాధికారి కలీల్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతు జగజ్జీవన్‌రామ్ ఈదేశానికి చేసిన సేవలుఏనాయకుడు చేయలేదని గొప్ప పార్లమెంటరీయన్‌గా రాజకీయ ఉద్దండుడుగా ఆయన ప్రపంచ రికార్డు సృష్టించాడని వారు కొనియాడారు. చిన్నతనంలోనే శాసన మండలికి ఎన్నికై 50 సంవత్సరాలలు నిరంతరాయంగా కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖలు నిర్వహించిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో విగ్రహ కమీటి సభ్యులు పాల్గొన్నారు.

## దళిత దీనజనుల కోసం శ్రమించిన యోధుడు బాబు జగజ్జీవన్‌రామ్



**కలువాయి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** ఆనాటి సమాజంలో చదువు దూరమై,దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత,దళిత దీన జనులకోసం శ్రమించిన యోధుడు జగజ్జీవన్‌రామ్ అని 15 వవార్డు మెంబర్ సూరిపోగు నరసింహులు తెలిపారు. కలువాయిలోని అరుంధీవాడ నందు బుధవారం బాబు జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఆయన మాట్లాడుతు స్వాతంత్ర సమరయోదులు,సమతావాది భారత తొలి ఉపప్రధాని దేశంలో సామాజిక న్యాయ సాదనకు గొప్ప కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ అని ఆయన తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో దళితనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి భూస్థాపితం



**బిట్రగుంట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** రాష్ట్రంలో 2024 సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలే టిడిపికి చివరి ఎన్నికలని దాంతో పార్టీ భూస్థాపితమవుతుందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం 3వ విడత ఆసరా పథకం కింద పొదుపు గ్రూపులకు సంబంధించి రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో నాలుగు స్థానాలు గెల్చుకున్న తెలుగుదేశం పార్టీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నామని పగటి కలలు కంటుందన్నారు. గత టిడిపి హయాంలో ఏ వర్గానికి న్యాయం చేయలేదని అభివృద్ధి కేవలం శిలాపలకాలకే పరిమితమైందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు పాదయాత్రలో ఏవైతే వాగ్దానాలు చేశారో వాటన్నింటిని ఎన్నికల మ్యానిఫెస్టోలో పొం దుపర్చి వాగ్దానాలు చేయనవి కూడా 95 శాతం పైగా కార్యరూపందాల్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా ఆయన బాటలో నడుస్తూ ఆయన వున్నంత వరకు ఈ రాష్ట్రానికి శాశ్విత ముఖ్యమంత్రి అన్నారు. మండలంలో ఆసరా కింద 3వ విడత కార్యక్రమంలో 750 పొదుపు సంఘాల్లోని 7 వేల 875 మంది సంఘ సభ్యులకు 5 కోట్ల 56 లక్షల రూపాయలు అక్కచెల్లెమ్మల ఖాతాలో నేరుగా జమ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఏ పథకాలు ఆపకుండా అందరికి సమన్యాయం చేశారని పేర్కొంటూ ప్రస్తుతం టిడిపి నేతలు కరోనా సమయంలో దూ రంగా వుండి 4 సంవత్సరాల తర్వాత తమపై బురదజల్లేయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కావలి ఆర్డీ వో శీనానాయక్ మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో అత్యంత ఖరీదైన స్థలాలలో ప్రభుత్వ భూముల్ని ఇంటి నివేశన స్థలాల కోసం పట్టుబట్టి ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణీ చేయించారని వాటిలో నిర్మాణాలు పూర్తి చేసుకుంటే ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ఆస్తిని ప్రభుత్వం అంద జేసినట్లవుతుందన్నారు. అంతకుముందు మాజీ భారత ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలో రీసర్వే జరిగిన గ్రామాలైన తాళ్ళూరు, మల్లాయపాళెం, సాంబశివపురం రైతులకు జగనన్న భూ సంరక్షణ పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, నాగులవరం సొసైటీ చైర్మన్ సుంకే మాల్యాద్రి నా యుడు, కావలి నియోజకవర్గ రైతు సలహా మండలి చైర్మన్ ఉప్పాల మాచర్ల, ఎంపిటిసి సభ్యులు ఎ.కె. సుందర్‌రాజ్, మాధవరెడ్డి, మందా కౌసల్య, మల్లి మోహన్, బోగోలు సర్పంచ్ అనిత, పార్టీ నేతలు తూపిరి పెంచలయ్య, తుమ్మల రమణయ్యనాయులు, పర్రి అంకులయ్య, మేకల శ్రీనివాసులు, తహశీల్దార్ లక్ష్మీనారా యణ, ఎంపిడివోఆర్.గోవిందరావు, ఎపియం నాగమణి, పార్టీ నేతలు, పొదుపు గ్రూపు లీడర్లు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ,దద్దోజనం పంపిణీ



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరా మ స్వామి రథోత్సవం పురస్క రించుకొని చలివేంద్రాల ద్వారా పెద్దఎత్తున మజ్జిగ,దద్దోజనం పంపిణీ చేశారు. సత్యాన్వేషన్ ధ్యా నయోగ ఆధ్యాత్మిక క్షేత్రం వాసవి నగర్ వారి ఆద్వర్యంలో భక్తులకు మజ్జిగ,దద్దోజనం పంపీణిచేశారు. ఎంతో ఎండ వేడి తో ఉన్న భక్తులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపశమనం కల్పించినట్లు అయ్యాయి. ఈకార్యక్రమంలో నిర్వాహకులు గుబ్బా లక్ష్మీనారాయణ, గుబ్బా సత్యనారాయణ, కంతాచిన నరసిం హులు, తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారత ఉప ప్రధాని, సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయం తి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన చిత్రపటానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పిం చా రు. దేశానికి ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు నిరంజన్ బాబురెడ్డి ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె.శ్రీల త, మండలపరిషత్ అధ్య క్షురాలు టి. పార్వతి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపా ధ్యక్షుడు నరసిం హు లు రెడ్డి, జలజీవన్ మిషన్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పడుగుపాడు గ్రామ సర్పంచ్ సీహెచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ షేక్. అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ ఉన్నారు.

## ప్రజల ఆశీర్వాదమే శ్రీరామరక్ష



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన వినూత్న పథకాలు ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారితో పాటు గృహ సారథులు, మండల కన్వీనర్లు, సీనియర్ నా య కులు ఈ నెల 7వ తేది నుంచి 20వ తేది వరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో బుధవారం ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జగనన్నే మా భవిష్యత్తు ఫెక్సీని ప్రారం భించడమే కాకుండా ఇంటింటికీ వెళ్లి యాజ మాని అనుమతితో ముఖ్యమంత్రి స్టిక్కర్‌ను అంటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేది నుంచి 20వ తేది వరకు గృహ సారథులు, సీనియర్ నాయకులు వలంటీర్లు ప్రతి రోజూ 30 నుంచి 50 గృహాలకు వెళ్లి ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందజేసిన పథకాలపై వారిలో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను కూడ ప్రతి ఇంట్లో వివరించాలన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల పరిపాలనలో 2 లక్షల కోట్ల మేర అభివృద్ధికి నిధులు ఖర్చు పెట్టిన విషయాన్ని వారికి వివరిచాలన్నారు. అదేవిధంగా ఇంటి యాజమాని అనుమతితో ముఖ్యమంత్రి స్టిక్కర్‌ను కూడా అంటించాలన్నారు. ఈ సంద ర్భంగా ఇతర పార్టీల వారు ఎవరైనా రెచ్చిపోయినా.. ఇష్టానుసారంగా మాట్లాడినా సహనం వహించాలే తప్ప వారితో వాగ్వాదం వేసుకోవాలన్నారు. ఇంటి యాజమానికి అభ్యంతరం లేదంటేనే స్టిక్కర్స్‌ను అంటించాల న్నారు. అదేవిధంగా పార్టీ పంపిన 5 ప్రశ్నాపత్రాల బుక్‌లెట్‌ను కూడా ఆ ఇంటి యజమానితో సంప్రదించి గత ప్రభుత్వానికి.. వైసీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వారికి పూర్తిగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితిలో కూడా ఈ కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గంలో విజయవంతం చేసేలా పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గృహ సారథులు, వలంటీర్లతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి స్టిక్క ర్స్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు సీహెచ్ లక్ష్మీనారాయణ, విజయ, లక్ష్మికుమారి, ఉపసర్పంచ్ షేక్. అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ , ఈవోపీఆర్డీ కల్పన, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంఈవో రహీమ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్. నరసిం హులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, నేతలు విన్నకోట రాధాకృష్ణ, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## నేదురుమల్లి, మేరిగలచే జగనన్నే మా భవిష్యత్ పోస్టర్ ఆవిష్కరణ



**రాపూరు,ఏప్రిల్ 5ప్రభాతవార్త** ఈ నెల 7వ తేది నుండి రాష్ట వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిప్రకటించిన వైసిపి పార్టీ కార్యక్రమమైన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని బుధ వారం తిరుపతి జిల్లా వైసిపి పార్టీఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త నేదురుమల్లిరాంకుమార్ రెడ్డి, యంఎల్‌సి మేరిగ మురళీధర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రాంకుమర్ రెడ్డిమాట్లాడుతూ ఈ నెల 7వ తేది నుండి 20వ తేది వరకు జరగనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యమ్రాన్ని గృహ సారధులు, ప్రతి ఇంటి గడపకు వెల్లి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలా ఇవ్వకుండా చేసిందో వారికి వివరించడంత పాటు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను 98 శాతం నేరవేర్చిన విధానాన్ని గృహసారధులుప్ర జలకు ఇళ్లకు వెల్లి వివరించాలని కోరారు. ప్రతి ఇంటిలో 20 నిమిషాలపాటు వారితో సమావేశమై ప్రభుత్వ పధకాలనువివరించాలన్నారు. 14 రోజుల పాటు గృహసారధులు మండలంలోని అన్ని గృహాలలో పర్యటించి వారికి ప్రభుత్వసంక్షేమ, అభివృద్ధి పధకాలను వివరించి వారి అనుమతితో వారి ఇంటికి, సెల్‌ఫోన్‌కు జగన్‌మోహన్ రెడ్డి స్టిక్కర్‌లనుఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్విర్ దందోలు నారాయణ రెడ్డి, వైసిపి రాష్ట రైతు కార్యదర్శిబత్తిన పట్టాభి రామి రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ నెల్లూరు రవీంధ్రా రెడ్డి, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, మండలంలోని పార్టీ గృహసారధులు పాల్గోన్నారు.

## వైభవంగా సంగమేశ్వరుని బ్రహోత్మవాలు భక్తి శ్రద్దల నడుమ అంకురారోపణ



**సంగం ఏప్రిల్ 5 ప్రభాతవార్త** త్రివేణి సంగమమైన సంగంలో వెలసియున్న శ్రీకామాక్షిసమేత సంగ మేశ్వరుని చరిత్ర అత్యంత ప్రశస్థమైనది ఈ ఆలయంలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకుంటే సకలశు భాలు కలుగుతాయని ప్రజల అపారం నమ్మకం. స్వామి వారి ఆలయచరిత్ర ఇలా ఉంది. పరుశరాముడు తండ్రి జమదగ్ని మహర్షి ఆదేశా నుసారం తల్లి రేణుకాదేవిని వదిస్తాడు. ఆయనకు మాతృహత్యాదోషం చుట్టు కుంటుంది. అప్పుడు ఆ యన తండ్రిని మాతృహత్యాదోష నివృతి అడుగు తాడు. ఎత్తైన ప్రదేశాలలో 101 శివ లింగాలు ప్రతి ష్టంచమని చెబుతాడు. అలా సంగంలో బీరాపేరు, బొగ్గేరు, పెన్నానదిలో కలిసే దగ్గర ఎత్తైన ప్రదే శంలో స్వామి వారిని ప్రతిష్టించారు. నాటి నుండి స్వామి వారు సంగమేశ్వరుడుఅనే నామంతో భక్తులసేవలు అందుకుంటున్నారు. జగద్గురువు ఆదిశంకరా చార్యులు కామాక్షిదేవిని ప్రతిష్టాం చారు. ఈ ఆలయ ప్రాంగణం లోనే విజయనగరాధీశుల విజయస్థూపం కూడాఉంది. అలాగే భారతదేశ స్త్రీమూర్తు ప్రాతివత్యం గొప్ప తనాన్ని చాటిచెబుతు పాకనాటి ప్రతీవతమ్మ ఆల యం కూడా ఉంది. ఈ అలయాన్ని విజయనగరాధీశులు అభివృద్ధి చేశారు. శివరాత్రి సమయంలో స్వామి వారికి అత్యంత వైభవంగా లింగోద్భవకాలపూజలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం చైత్రమాసంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలలో స్వామి వారు రోజుకొక వాహనంపైన భక్తులకు దర్శన మిస్తారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొంటారు. 5 వతేది అంకురా రోపణతో, ద్వజా రోహణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 15తో ముగుస్తాయి. 6 వతేది శేష వాహనం 7 వతేది అశ్వవాహనం, 8 వతేది సింహవాహనం 9 వతేది పులివాహనం 10 వతేది రావణాసే వ, 11 నందిసేవ, 12 రథోత్సవం, పురుషామృ గవాహనం, 13 కళ్యాణోత్సవం, 14మేష సంక్రమణ, పుణ్యకాలతీర్థవాది, రాత్రికి తెప్పో త్సవం, ధ్వజా అవరో హణం, వతేది 15 రాత్రికి ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## అధికారులు ఎమ్మెల్యే అనిల్‌కు పిఏలు వ్యవహరిస్తున్నారు



**నెల్లూరు,ఏప్రిల్5 ప్రభాతవార్త-విద్య** పేదలకు ఇండ్లను కూల్చుతూ కనీసం వ్యవధి కూడా ఇవ్వ కుండా వారికి నిలువ నీడ లేకుండా చేయటం హే యమని, ఇళ్లు కూలగొట్టే సమయంలో అధికారులు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌కు పిఏ లుగా వ్యవహరిస్తున్నారని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొ న్నారు. బు ధవారం తెల్లవారకముందే నగరంలోని శ్రీనివా సపురం గచ్చుకాలువపై ఉన్న పేదల ఇళ్లను కూ ల్చివేసిన ప్రదేశాన్ని ఆయన సందర్శించి బాధితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు గత వారం రోజులగా ఈ ప్రాంత ప్రజల తరపున వారి వ్యధను అధికారులకు తెలియజేసేందుకు తాము అనేక మార్లు అపాయింట్ మెంట్ అడిగినా ఇవ్వలేదని వాపోయారు. నిరుపేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపిస్తే వారే స్వచ్ఛందంగా ఖాళీచేసి వెళతారన్నారు. నగర ఎమె మ్మల్యే ఈ ప్రాంతంలో పర్యటించి ప్రత్యామ్నాయం చూపించిన తరువాతే ఇల్లు కూలదోయటం జరుగుతుందని హామీ ఇచ్చిన రెండురోజులకే ఇల్లు కూలదోయటం దారుణమన్నారు. వారం రోజుల వ్యవధిలో మరో మారు వచ్చిన అధికారులు ఈ సారి పూర్తిగా ఇల్లను నేటమట్టం చేశారన్నారు. ప్రజలకు మాట ఇచ్చి తప్పటం వైకాపా ప్రభుత్వానికి నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. ఇల్లు కూల్చేందుకు అదికారులకు వచ్చిన అదేశాలను చూపించమంటే చూపించకుండా బిన్న దోరణితో ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత లాభం కోసమే అధికారులు అత్యుత్సాహంగా ఇల్లు కూలదోశారని, ఆయా అధికారులను తాము కోర్టుకు లాగను న్నామని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేవరకుతాము పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, సంతోష్, కంధర్, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక వృద్ధిరేటు పెరిగిందనడం పచ్చి అబద్ధం



**నెల్లూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం** దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో కెల్లా ఆంధ్రప్రదేశ్ ఆర్థికవృద్ధి రేటులో నంబర్ వన్ స్థానంలో ఉందని వైసిపి నేతలు చెపుతున్న మాటల్లో ఏమాత్రం నిజం లేదని అది పచ్చి అబద్ధమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలి పాలెం. విజయకుమార్, ఆనం. వెంకట రమణారెడ్డిలు తే ల్చి చెప్పారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వారు విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని రాష్ట్రాల కంటే 16.2 గ్రోత్ వచ్చిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆర్థికవృద్ధి రేటు పెరిగి ఉంటే ఇంతవరకు సకాలంలో ఉద్యోగులకు వేతనాలు ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. ఇప్పుటి వరకు వ్యవసాయ రంగమే కాక ఏ రంగంలో అభివృద్ధి మచ్చుకైనా కానరాలేదని ఇందులో ఏ మాత్రం అతి శయోక్తి లేదన్నారు. ఆఖరికి విద్యలో పెనుమార్పులు తీసుకుని వస్తున్నట్లు చెప్పారని, వైసీపీ ప్రభుత్వం, జగన్ చెపుతున్న మాటల్లో మాత్రమే వృద్ధిరేటు కనిపిస్తోందని వారు ఆరోపించారు. ఫస్ట్ మార్నింగ్ షో సినిమాకి వెళ్ళినట్లు ఆర్థిక ఏడాది ప్రారంభం కాగానే బుగ్గన అప్పుల కోసం క్యూలో నిలబడ్డాడని ఆరోపించారు. రాష్ట్రం లో మద్యం ఆదాయం తీసేస్తే 6శాతం మాత్రమే వృద్ధిరేటు ఉందన్నారు. రాష్ట్రానికి మద్యం ఒక ఆదాయ వనరుల ఉందని, అది లేకపోతే రాష్ట్రం ఈపాటికి ఆర్థికంగా ఇంకా కుదేలు అయిపోయేదనని వారు విమర్శిం చారు. రాష్ట్రంలో కేపిటల్ ఎక్స్‌పెండేచర్ కింద ఖర్చు పెట్టింది కేవలం రూ.7వేల కోట్లు మాత్రమేనన్నారు. మేము ఏర్పాటు చేశామని లోకేష్ సెల్ఫీ తీసి మరీ పెడుతున్నాడని అది గుర్తుంచుకుని జగన్ మాట్లాడాలని వారు దుయ్యబట్టారు. మీ హయాంలో ఈ రాష్ట్రానికి వచ్చిన ఒక్క ఫ్యాక్టరీతో ముఖ్యమంత్రి జగన్ సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పెట్టగలరాని వారు సూటిగా ప్రశ్నించారు. జగన్ భవిష్యత్తు అయిపోయే పరిస్థితి ఏర్పడిందని, ఆయనతోపాటు ఆయన ఎమ్మెల్యేలు కూడా ఇంటి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఏడాది మాత్రమే ఉందని మీరు ఇచ్చిన దానికి తిరిగి డబుల్ ఇస్తామని ప్రతి వైసీపీ నేత దీనిని గుర్తుం చుకోవాలని వారు హెచ్చ రించారు. టీడీపీ కార్యకర్త అరెస్టులకి, కేసులకి వారిపై చేసిన దౌర్జన్యాలకి సమా ధానం చెప్పాల్సి వస్తుంద న్నారు. వైసీపీ నాయకులు చాలామంది చంద్రన్న చంద్రన్న అని ఇప్పుడు జపం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ జిల్లాలో నాయకులు 70శాతం మంది టీడీపీకి అందుబాటులోకి వచ్చేశా రన్నారు. వైసీపీలో ఉన్నవారు కూడా ఇప్పుడు సైకో వద్దు సైకిల్ కావాలంటున్నారని తెలిపారు. నెల్లూరు నగరంలో కలెక్టర్ కార్యాలయం, రైల్వేస్టేషన్ లాంటి పురాతనమైనవి కట్టించింది మాజీ మంత్రి అనిల్ కుమార్‌యాదవేనాని వారు ఎద్దేవా చేశారు. అనిల్ హయాంలో ఒక బ్రిడ్జి కట్టడానికి మూడు ఏళ్ళు పట్టిందని అది కూడా ఇంకా పూర్తి కాలేదని, అది అనిల్ చేసే నిర్వాకమని హేళన చేశారు. నెల్లూరు నగరంలో ఎన్ని సిమెంటు రోడ్లు వేశారో బహిరంగ చర్చకు సిద్ధమాని వారు సవాల్ విసిరారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు కొన్ని బిల్లులు ఇవ్వలేదని ఇది నిజమా కాదాని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో వారితోపాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి



**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలు చరిత్ర లో నిలిచిపోయాయని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం జగజ్జీవన్‌రామ్ జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన అహర్నిశలు పాటుపడ్డారన్నారు. ఆ యన ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా పదవులకు వన్నెతెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకు మా ర్‌రెడ్డి, నాగేశ్వరమ్మ, కేతిరెడ్డిజగదీశ్వరరెడ్డి, పరుసు మాల్యాద్రి, చేవూరు కిరణ్, వైసిపి దళితనేతలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం



**సైదాపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త** రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధి కారతే లక్ష్యంగా వారిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమపథకాలను ప్రవేశపె ట్టడం జరిగిందని రాష్ట్ర కమ్యునిటి డవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదరు మల్లి రామకుమార్‌రెడ్డి తెలిపారు. స్దానిక ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం నిర్వహించిన వైఎస్ఆర్ ఆస్రా మూడో విడత కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతు గత ప్రభుత్వం ద్వాక్రా అక్క చెల్లెమ్మలను మోసం చేసి వారికి రుణ మాఫీ చేయకుండా కాలయాపన చేస్తు మనోవేదనకు గురి చేయగా దీంతో పాదయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఇబ్బందులను స్వయంగా అర్దం చేసుకొని విడతలు వారిగా వారి బకాయిలను మాపీ చేసేందుకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకమే వైఎస్ఆర్ ఆస్రా అని తెలిపారు. సైదాపురం మండలంలో మూడో విడతగా 7 వందల 45 సంఘాలకు గాను 7 వేల 477 మంది సభ్యులకు 5 కోటా ్ల 21 లక్షలా 56 వేలా 825 రూపాయాల నగదును జమ చేయడం జరిగిందని తెలిపారు. మూడు విడతలకు సంబంధించి ఇప్పటి వరకు 15 కోట్లా 58 లక్షాల 66 వేల 897 రూపాయాల నగదును అక్క చెల్లెమ్మలకు వారి ఖాతలో ప్రభుత్వం జమ చేయడం జరిగిం దని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలకు సుమారు 5 లక్షమంది గృహసారదులను ఏర్పాటు చేయడం జరిగిందని వారు మీ ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తారని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గడగడపకు మన ప్రభుత్వం ద్వారా సుమారు 6 నెలలు పాటు మీ తోనే ఉంటు ప్రతి ఇంటికి వెళుతు వారి కష్ట సుఖాలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలి పారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి మేరిగమురళీ, నృత్యకళా సంగీత అకాడమి చైర్మన్ పొట్టేళ్ళ శిరిషా, మండల జెసిఎస్ కనీ ్వనర్ మన్నారపు రవికుమార్, ఎంపిడిఒ ఎం వెంకటేశ్వర్లు, తహసిల్దారు విజయలక్ష్మీ, ఎఒ పురు షోత్తమ్ శివకుమార్, ఎపిఎం రాధమ్మ, వ్యవసాయశాఖాధికారిణి హైమావతి, వైసిపి సీనియర్‌నాయకులు శంక రరాజు, జనార్దన్‌రాజు, ప్రభాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎందోటి శారదమ్మ, శ్రీనివాసులురాజు, సుబ్బా రెడ్డి, మాల కొండారెడ్డి, శివయ్యనాయుడు, శేషయ్యానాయుడు, ఈశ్వర్‌రాజు, బాస్కర్‌రావు, తదితర నాయకులు, మండల అధికారులు పాల్గోన్నారు.

## బుచ్చిలో సందడి చేసిన జబర్దస్తీటీం



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బు చ్చిరెడ్డిపాళెంలోని ధనుష్ మొబైల్స్ ,ఎలక్ట్రానిక్స్ షోరూం యజ మాని పి.క ళ్యాణ్ ఆహ్వానం మేరకు జబర్దస్తీటీం బుచ్చిలో హల్‌చల్ చేశారు. జబర్దస్తీటీం సత్యభామ, స్వాతీ, ఇస్మార్ట్‌న్యూస్ విజ య్, వెంకి మంకీ, రాముతదితరులు షో రూంలో కష్టమర్లతో ముచ్చటించారు . ధనుష్‌మొబైల్స్ ఎల క్ట్రానిక్స్ సరికొత్త టెకా ్నలజీతో కూడిన ఎల క్ట్రానిక్స్ మొ బైల్స్ ఆన్‌లైన్ రేట్లకే బుచ్చిలో అం దిం చ డం చాలా శుభపరిణామన్నా రు. ఈకార్యక్రమంలో ధనుష్ అధినేత కళ్యాణ్, జనసేన నాయకులు తుమ్మ ్మల ప్రసాద్ తదితరులున్నారు.

## మార్గదర్శిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**నెల్లూరు ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం** మార్గదర్శి చిట్‌ఫండ్, రామోజీరావుపై జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ నమ్మకానికి, విలువలు, విశ్వసనీయతకి మారుపేరైన రామోజీరావు ఫిల్మ్‌సిటీ, ఈనాడు, మార్గదర్శి చిట్‌ఫండ్ సంస్థల అధినేత రామోజీరావును కావాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సీఐడీ పోలీసులకి చెప్పి ఆయనను అనవసరంగా లేనిపోని కేసులు పెట్టించి జైలు పాలుచెయ్యాలని చూస్తున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు లేకుండా రామోజీరావుపై ఇంత దారుణంగా వ్యవహరించడం దుర్మార్గమని శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. మార్గదర్శి చిట్ ఫండ్‌లో డబ్బు దాచుకున్న ఏ ఒక్కరు కూడా తమకు అన్యాయం జరిగిందని పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ చేసిన దాఖలాలే లేవన్నారు.

ఒక ఎమ్మెల్యేగా రామోజీరావుపై జరుగుతున్న వాటిని ఖండిస్తున్నానన్నారు. వాస్తవానికి ఏవైనా అక్రమాలు జరిగి ఉంటే కోర్టుకి ఆధారాలు, సాక్ష్యాలు ఇచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ముం దుకెళ్ళాలన్నారు. బట్టకాలి నెత్తి మీద వేసే చందాన రామోజీరావుని వెంటాడుతున్నారని శ్రీధర్‌రెడ్డి మండి పడ్డారు. ఇకనైనా న్యాయంగా వెళ్ళాలని సీంఎ జగన్‌కి శ్రీధర్‌రెడ్డి హితవు పలికారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఏపీ సీఐడీ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు తక్షణమే ఫుల్ స్టాప్ పెట్టకుంటే భవిష్యత్తులో ఇంకా అనేకమందిపై వేధింపులు మొదలు అవుతాయన్నారు. అతిపెద్ద పారిశ్రా మికవేత్త అదానిపై చిన్న వార్త వస్తే షేర్లు పడిపోయాయని, ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారన్నారు. మార్గదర్శిపై ఇక వేధింపులు గురి చేస్తుంటే ఒక్క డిపాజిట్‌దారుడు కూడా తమ డబ్బు తిరిగి ఇవ్వాలని మార్గదర్శి వైపు వెళ్ళడం లేదంటే ఖాతాదారుడికి మార్గదర్శిపై ఎంత నమ్మకం ఉందో కనీసం సీఐడీ పోలీ సులైనా అర్థం చేసుకోవాలన్నారు. వేధింపుల ద్వారా మీడియా స్వేచ్ఛని సైతం హరించాలని చూడడం విచిత్రంగా ఉందన్నారు. పద్మ విభూషణ అవార్డును అందుకున్న రామోజీరావు వేధింపులపై కేంద్రం కలుగజేసుకోవాలని కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీని ఈ సందర్భంగా కోరారు.

## మీకు దమ్ముంటే సుకుమార్‌రెడ్డి ఆస్తులపై వెళ్లండి !

### మేము కొనుగోలు చేసిన ప్లాట్లను ధ్వంసం చేయడమేమిటి !!

### మున్సిపల్ అధికారుల్ని అడ్డుకున్న ప్లాట్ల యజమానులు

**కావలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** మున్సిపల్ అధికారులకు దమ్ము ధైర్యం వుంటే కావలి మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఆస్తులపై పోవాలి కాని ఆయన అమ్మిన లేఅవుట్లలోని స్థలాలకు సంబంధించిన రోడ్లు ఎలా ధ్వంసం చేస్తారని ప్లాట్ల యజమానులు గందరగోళం సృష్టించారు. వైసిపి పార్టీ నుంచి మన్నెమాలను సస్పెండ్ చేయడం, ఆయనకు సంబంధించిన అక్రమ లేఅవుట్లలోని రోడ్లను మున్సిపల్ అధికారులు ఆఘమేఘాలపై వెళ్లి జెసిబిలతో రోడ్లను ధ్వంసం చేయడం తెలిసిందే. ఈ లేఅవుట్లలో ప్లాట్ల కొనుగోలుదారులు మున్సిపల్ అధికారుల్ని చుట్టుముట్టి అడ్డుకున్నారు. అధికారుల్ని నిలదీశారు. అక్రమ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణాలకు మున్సిపాల్టీ ప్లాన్ ఇచ్చేటప్పుడు తెలియదా అంటూ అధికారులను నిలదీయడం తీవ్ర సంచలనం సృష్టించింది.

ముడుపులు తీసుకొని అక్రమ లేఅవుట్‌లో ఇళ్లకు ప్లాన్లు ఇచ్చిన అధికారులు ఇప్పుడు రోడ్లు ఎలా ధ్వంసం చేస్తారని ప్లాట్ల యజమానులు విమర్శిస్తున్నారు. ఈ లేఅవుట్లకు సంబంధించి ప్లాట్లు అన్ని అమ్మిన తర్వాత మున్సిపల్ అధికారులు ఇప్పుడు రావడం ఏమిటని ప్రశ్నించినట్లు ప్రచారం. ముందే ఈ అధికారులు ఈ అక్రమ లేఅవుట్లను అడ్డుకొని వుండివుంటే ఇప్పుడు మాకు ఈ కష్టాలు వచ్చేవి కాదుకదా అంటూ వాపోయారు. ఆయనకు సంబంధించి ఇంకా లేఅవుట్లు వున్నాయని చేతనైతే అక్కడికి వెళ్లాలని మా ప్లాట్ల రోడ్లను ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ వార్త ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పట్టణంలో బుధవారం తీవ్ర చర్చనీయాంశమైంది. తుమ్మలపెంట రోడ్డులో నీరుపారే దక్షిణ, ఉత్తర కాలువలు మూసివేసి స్థలాలను లేఅవుట్‌లో కలుపుకుంటే ఈ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకొని వున్నారా అంటూ దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజలు మోసపోక ముందే అక్రమ లేఅవుట్లపై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కావలి ప్రజానీకం ముక్తకంఠంలో డిమాండ్ చేస్తోంది. ఈ అధికారులకు చేతనైతే మా ప్లాట్లకు మేము కట్టిన డబ్బులు ఇప్పించాలంటూ కూడా డిమాండ్ చేస్తున్నారు.